ఎమ్మెల్సీ కవితతో జిల్లా నాయకుల భేటీ

కల్వకుంట్ల కవితతో సమావేశమైన మాలతి

పెబ్బేరు, డిసెంబర్ 8 : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో ఆదివారం జిల్లాకు చెందిన పలువురు నేతలు బేటీ అయ్యారు. హైదరాబాద్‌లో ఆమె అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల, నాయకుల సమావేశానికి పెబ్బేరుకు చెందిన మహిళా విభాగం నాయకురాలు మాలతి హాజరయ్యారు. జాగృతి సంస్థ భవిష్యత్ ప్రణాళికపై చర్చించారు. కార్యక్రమంలో దాసరి విజయ్, అరవింద్, రవి తదితరులు పాల్గొన్నారు.

కవితను కలిసిన సయ్యద్ కలాంపాషా

అమరచింత, డిసెంబర్ 8: తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితను మలిదశ తెలంగాణ ఉద్యమ కారుడు తెలంగాణ జాగృతి మక్తల్ నియోజకవర్గ అధ్యక్షుడు సయ్యద్ కలాంపాషా ఆదివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసినట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వి లేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే కల్వకుంట్ల కవిత నివాసంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల తెలంగాణ జాగృతి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు వెంకట మూర్తి, నారాయణపేట జిల్లా అధ్యక్షుడు శ్రీధర్‌తో మక్తల్ నియోజకవర్గ అధ్యక్షుడు సయ్యద్ కలాంపాషాతో సభ్యులు సర్దార్ బేగ్ తదితరులు పాల్గొనట్లు తెలిపారు. ఎమ్మెల్యే కవిత మాట్లాడుతూ తెలంగాణ జాగృతిని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో బలోపేతానికి కావాల్సిన కార్యచరణ రూపొందించాలని ఆదేశించినట్లుగా సయ్యద్ తెలిపారు.

మౌలిక వసతులు కల్పించే వరకు పోరాడుతాం

- బీఆర్ఎస్వీ నాయకుడు కుర్వ పల్లయ్య

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కుర్వ పల్లయ్య

గద్వాల అర్బన్, డిసెంబర్ 8 : గురుకులాలు, కేజీబీవీ, వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం , మౌలిక వసతులు కల్పించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తూ చిన్న చూపిస్తుందని బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు కుర్వ పల్లయ ధ్వజమెత్తారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో గురుకులాలు పరిస్థితి చాలా దారుణంగా ఉన్నాయని, సరుకులు నిల్వ చేసే స్టోర్ రూంలు అపరిశ్రుభంగా ఉన్నాయని, తాజా ఉండాల్సిన కూరగాయలు పాడైపోయిన పట్టించుకునే పరిస్థితి లేదని విమర్శించారు. టాయిలెట్లకు మరమ్మతులు చేసే దిక్కులేక పోయిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మెడల్ వంచి అయినా గురుకుల్లాలో మౌలిక వసతులు కల్పించే వరకు సీఎం రేవంత్ రెడ్డి భరతం పడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, కుర్వ విజయ్ కుమార్, మాజ్, మాధవ్, మత్తాలి, వీరేశ్, అతికుర్ రహమాన్, మక్బూల్, బషీర్ తదితరులు ఉన్నారు.

మాదిగలను అవమానించిన ఎమ్మెల్యే , ఎంపీ

వనపర్తి టౌన్, డిసెంబర్ 8 : నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి మాదిగలను అవమానించారని బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి గంధం పరంజ్యోతి ఆదివారం ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో శనివారం రాత్రి ఎస్సీ కాలనీలో నిద్ర చేయడానికి కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకోగా వనపర్తికి వచ్చిన నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవిని కౌన్సిలర్, మాల మహానాడు అధ్యక్షుడు కంటె నిరంజయ్య అడ్డుపడి మాదిగల ఇండ్లల్లో ఎలా నిద్రిస్తావు అంటూ నిల దీయడంతో వెంటనే 27వ వార్డు సంపన్నుల కాలనీలో ఉండే ప్రభుత్వ ఉపాధ్యాయుడు కంటె నిరంజనయ్య ఇంట్లో నిద్ర చేసి మాదిగలను అవమానించారన్నారు. ఇప్పుడు జరుగు తప్పు వర్గీకరణ విషయంలో ప్రజలు ఏమనుకున్నా ప్రజా ప్రతినిధులు మాత్రం అందరిని సమానంగా చూడాలే కానీ తమ వర్గాన్ని ఎత్తిచూపుతూ, మిగతా వారిని అవమానించడం సరికాదని, ఇది ముమ్మాటికి రాజ కీయ నేరమని అన్నారు. మాదిగలను అవమానించిన ఎంపీ, దానికి సహకరించిన ఎమ్మెల్యేలు బహిరంగంగా మాదిగలకు క్షమాపణ చెప్పాలని, ప్రజలకు జవాబుదా ఠీనంగా ఉండే ప్రజాప్రతిని ధులు గెలిచిన తర్వాత చేసిన ప్రమాణాలకు విరుద్ధంగా ప్రవర్తించినందుకు వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యుడు ఎండీ జబ్బార్

పాన్‌గల్, డిసెంబర్ 8: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల వాగ్దానాలు వెంటనే అమలు చేయాలని సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యులు ఎండీ జబ్బార్, జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు తెలిపారు. మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 11ఏండ్ల కాలంలో బీజేపీ మతాలు, కులాలపేరుతో చిచ్చుపెడుతూ దేశాన్ని విడగొట్టిడుకు కుట్ర పన్నాయని తెలిపారు. బీజేపీ కార్పొరేట్ శక్తులకు మేలు చేస్తూ సామాజిక వర్గాలు, రైతులు, కార్మికులు, ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అలివిగాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఆరో పించారు. ఆరు గ్యారెంటీలు అమలుపర్చడంలో ఘోరంగా విఫలమైందని తెలిపారు. కార్యక్రమంలో సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బాల్ రెడ్డి, మండల కార్యదర్శి బాల్యానాయక్, నాయకులు భగత్, ఆంజనేయులు, వెంకటయ్య, జంబులయ్య పాల్గొన్నారు.

శివాలయంలో హంపీ పీఠాధిపతి పూజలు

మల్దకల్ శివాలయంలో శివుడికి పూజలు చేస్తున్న స్వామీజీ

మల్దకల్, డిసెంబర్ 8 : ఆదిశిలా క్షేత్రం లో వెలిసిన స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వర స్వామిని ఆదివారం హంపీ పీఠా ధిపతి విద్యారణ్య భారతి స్వామి దర్శించుకున్నారు. స్వామీజీకి ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలోని శివాలయంలో మహాన్యాస పూర్వక మహా రుద్రా భిషేకం నిర్వహించారు. అలాగే శివాలయంలో నిర్వహించిన రుద్ర హోమానికి పూర్ణాహతి సమర్పించారు. కార్య క్రమం లో శేషదాస వంశస్తులు ధీరేం ద్రదాస్, అలం పుల్ ఆలయ అర్చకుడు విక్రాంతి శర్మ, బాసర ఆలయ అర్చకుడు బాలకృష్ణ, మధుసూదనాచారి,రమేశ్, శశాంకదాస్, గడ్డం కృష్ణారెడ్డి దంప తులు, అరవిందరావు, వెంకోబరావు, బాబురావు, నాగరాజు శర్మ, భక్తులు పాల్గొన్నారు.

గురుకులాల్లో సమస్యలు పరిష్కరించాలి

- బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో అసెంబ్లీలో చర్చించేలా చూస్తాం
- బీఆర్ఎస్వీ జిల్లా ఇన్‌చార్జి శివప్రసాద్ , రాష్ట్ర నాయకుడు శ్రవణ్‌కుమార్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్వీ విద్యార్థి విభాగం నేతలు

వనపర్తి టౌన్, డిసెంబర్ 8 : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లావ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలల్లో అనేక సమస్యలు నెల కొన్నాయని వాటి పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ పెద్దలతో మాట్లాడి అసెంబ్లీలో చర్చించి సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్వీ కృషి చేస్తుందని బీఆర్ఎస్వీ జిల్లా ఇన్‌చార్జి శివప్రసాద్, రాష్ట్ర నాయకుడు శ్రవణ్‌కుమార్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, గెల్లు శ్రీనివాస్ పిలుపుమేరకు ఈనెల 1 నుంచి 7వ తేదీ వరకు గురుకుల బాట కార్యక్రమం చేప ట్టిపట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని గురుకుల పాఠశాలలు, సాంఘిక సంక్షేమ హాస్ట ళ్లను బీఆర్ఎస్వీ నేతలు తనిఖీ చేశారన్నారు. ఈ తనిఖీలో పాఠశాలల్లో అనేక సమస్యలు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఏ గురుకుల పాఠశాలను సందర్శించిన విద్యార్థుల సమస్యలే కని పిస్తున్నాయే తప్పా వారు బాగున్నట్లు ఎక్కడా అనిపించలేదన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు నియోజకవర్గంలో కొన్ని హాస్టళ్లలో దొడ్డు బియ్యంతో విద్యార్థులకు భోజనం అందించడం దుర్మార్గ మైన చర్య అని ప్రశ్నించారు. చిట్యాల గురుకులంలో డైనింగ్ హాల్ లేక కింద కూర్చొని భోజనం చేస్తున్నారని, ఇదే పరిస్థితి అనేక గురుకులాల్లో ఉందన్నారు. అలాగే ఆర్ వోఆర్ ప్లాంట్ లేక పోవడం, మెస్‌చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు రాక పోవడం లాంటి సమస్యలు ఉన్నాయన్నారు. పెబ్బేర్ మోడల్ స్కూల్‌లో జూనియర్ కళాశాల విద్యార్థులకు హాస్టల్ వార్డెన్, ఏఎన్ఎంలు అసభ్యకరమైన పదజాలాలు వాడు తూ వారిని మానసికంగా ఇబ్బంది పెడుతున్నారని విద్యార్థులు చెప్పడం బాధించిందన్నారు. సమస్యలను రాష్ట్ర నాయకులు కేటీఆర్, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లి బీఆర్ఎస్వీ పక్షాన అసెంబ్లీలో చర్చించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసు కొచ్చి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీఆర్ఎస్వీ నాయకులు డిమాండ్ చేశారు. గురుకులాల్లో అనేక మంది విద్యార్థులు పాము కాటు, ఫుడ్ పాయిజన్‌తో చనిపోతున్నారని వారిని ప్రభుత్వం పట్టిం చుకోవ ట్లేదన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పై మాన్ కమిటీ ఏర్పాటు చేసి వనపర్తి జిల్లాకు ఇన్‌చార్జిను పంపించాలని చెప్పారు. రాష్ట్రంలో అనేక మంది విద్యార్థులు చని పోతుటే ఈ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, బుద్ధారం గురుకులాల్లో అనేకమైన ఇబ్బందులు ఉన్నాయని, డైనేజీ , బాత్రూం డోర్‌లు లేవని ప్రశ్నిస్తే ప్రిన్సిపాల్ విద్యార్థి నాయకులపై క్రిమినల్ కేసు పెడతానని బెదిరింపులకు గురి చేస్తుందన్నారు. సమావేశంలో బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు హేమంత్ ముదిరాజ్, బీఆర్ఎస్వీ నాయకులు అమ హెదర్, లక్ష్మణ్‌గౌడ్, ఎండీ నవాజ్ షరీఫ్, అఖిలేందర్, మన్సూర్, మహేశ్ తదితరులు ఉన్నారు

అమరవీరుల ఆశయాలను నెరవేస్తాం

- పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు



వనపర్తి మున్సిపాలిటీకి తాగునీటి వసతుల కోసం జంగాల గుట్టపై శంకుస్థాపన చేస్తున్న మంత్రి జూపల్లి

వనపర్తి, డిసెంబర్ 8(నమస్తే తెలంగాణ) : తెలంగాణ అమర వీరుల ఆశయాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నదని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు పేర్కొన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని పెద్దమందడి, వనపర్తి మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆధ్వర్యంలో మంత్రి జూపల్లి, ఎంపీ మల్లు రవి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం జిల్లా గ్రంథాలయంలో మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు విలేకరుల సమావేశంలో మాట్లా డారు.

21న మేఘా రుణమేళా : ఎంపీ మల్లు రవి

డిసెంబర్ 21 ప్రభుత్వ పాలి టెక్నిక్ మైదానంలో మేఘా రుణమేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎంపీ మల్లు రవి చెప్పారు. 200 కోట్ల ఎంఎస్ఎంఈ రుణాలను సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేస్తారని వెల్లడించారు. అలాగే కపిలవాయి దిలీప్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నామన్నారు. ఇంకాను జిల్లాలోని సంక్షేమ శాఖ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎస్‌బీఐ ముందుకొచ్చినట్లు ఎంపీ చెప్పారు.

వనపర్తిని అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్యే మేఘా రెడ్డి

జిల్లాలో ఒకేరోజు రూ.136కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని ఎమ్మెల్యే మేఘారెడ్డి చెప్పారు. వనపర్తి పట్టణంలో రాబోయే 25ఏండ్ల వరకు తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు అమృత్ 2.05 పథకం ద్వారా పనులు చేస్తున్నామన్నారు.

అభివృద్ధి పనులివే..

పెద్దమందడి మండల కేంద్రం నుంచి జాతీయ రహదారికి వెళ్లే దారిలో మోజర్ల సమీపంలో రూ.6 కోట్లతో హైలెవల్ వంతెన నిర్మాణం, వనపర్తి పట్టణానికి తాగునీరు అందించే కూరగాయల మార్కెట్ నిర్మాణం, మున్సిపల్‌లోని 5, 18, 19, 20, 21 వార్డుల్లో రూ.50 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం, బుడగ జంగాల కాలనీలో రూ.70కోట్లతో అమృత్ 2.0 పథకం ద్వారా పట్టణానికి నీటి సరఫరా కోసం ఏర్పాట్లు, మెడికల్ కళాశాల సమీపంలో మహిళా ఉద్యోగులకు రూ.4కోట్లతో వసతి గృహం, అక్కడే మహిళా సమాఖ్య భవనం కోసం రూ.5కోట్లతో శంకుస్థాపన, జిల్లా గ్రంథాలయం భ వనం కోసం అదనంగా రూ.1.10కోట్లతో శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమాల్లో కలెక్టర్ ఆదర్శ సురభి, డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మహేశ్, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ గోవర్ధన్ సాగర్, ఆర్డీవో సుబ్రమణ్యం, తాసీల్దార్ రమేశ్ రెడ్డి, ఆర్అండ్‌బీ, పీఆర్ ఈఈలు దేశ్యానాయక్, మల్లయ్య, డీఈ రామాంజనేయులు తదిత రులు పాల్గొన్నారు.

చిన్నారెడ్డి గైర్హాజరు

నియోజకవర్గంలో అధికారికంగా ఏ చిన్న ప్రభుత్వ కార్యక్రమం జరిగినా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి పాల్గొంటారు. అయితే ఆదివారం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించగా మంత్రి జూపల్లి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే మేఘారెడ్డి పాల్గొని శంకుస్థాపనలు చేశారు. అయితే చిన్నారెడ్డి మాత్రం ఈ కార్యక్రమాల్లో పాల్గొనకపోవడంతో నియోజకవర్గ ప్రజలు ప్రత్యేకంగా చర్చించుకుంటున్నారు. గతంలో విద్యాశాఖ నిర్వహించిన ఓ ప్రభుత్వ కార్యక్రమంలో ప్రోటోకాల్‌పై చిన్నారెడ్డి అధికారులకు బహిరంగంగా హెచ్చరిక చేసినంత పని చేశారు. వనపర్తి మున్సిపాలిటీలో అనేక అభివృద్ధి పనులకు జరిగిన శంకుస్థాపనలకు చిన్నారెడ్డి ఎందుకు దూరంగా ఉన్నారన్న దానిపైనే ప్రజలు చర్చిం చుకుంటున్నారు.

మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలి

- ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే మేఘారెడ్డి

గోపాల్‌పేట, డిసెంబర్ 8 : మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసు కొని ముందుకు సాగాలని ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ జ్యోతిబా పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే మేఘారెడ్డి, మాజీ ఎంపీ మంద జగన్నాథం, డీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్‌తో పాటు పలువురు ప్రము ఖులు హాజరయ్యారు. మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసి సభలో మాట్లాడారు. సభకు కొంకి వెంకటేశ్, పొడువు శ్రీనివాసులు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లెద్దుల బాల్‌రాజు, బీఆర్ఎస్ మహిళా మండల కమిటీ ఉపాధ్యక్షురాలు కర్రోళ్ల స్వప్న, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు అడ్డాకుల తిరుపతి యాదవ్, గ్రామ అధ్యక్షుడు మణ్యెం నాయక్, సింగిల్ విండో వైస్ చైర్మన్ గువ్వల రాములు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీలకు చెందిన నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

బొలెరో బోల్తా : డ్రైవర్‌కు గాయాలు

ఎర్రవల్లి చౌరస్తా, డిసెంబర్ 8 : పత్తిలోడ్‌తో వెళ్తున్న బొలెరో వాహనం బోల్తాపడిన ఘటన ఆదివారం చోటుచేసుకున్నది. పోలీసులు, స్థానికుల కథనం మేరకు మండలంలోని కోదం డాపుల్ స్టేజీ సమీపంలో మానవపాడు నుంచి రాయచూర్‌కు పత్తిలోడుతో వెళ్తున్న బొలెరో వాహనం టైర్ పగిలి వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ సురేశ్‌కు గాయాలు కాగా దవాఖానకు తరలించారు. జాతీయరహదారిపై వాహనం బోల్తా పడటంతో ట్రాఫిక్ జామ్ అయ్యింది. అనంతరం కోదం డాపుల్ పోలీస్ సిబ్బంది ట్రాఫిక్‌ను క్లీయర్ చేశారు.

ఎడ్ల బండిని ఢీకొన్న బైక్ : వ్యక్తి మృతి

గట్టు, డిసెంబర్ 8 : ఎడ్లబండి వెనుకభాగాన్ని బైక్ ఢీకొనడంతో బైక్ నడిపే వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందగా, మరొకరికి గాయాలయ్యాయి. ఈ ఘటన రాయిచూర్-కర్నూలు అంతర్రాష్ట్ర రహదారిపై బలిగేర స్టేజీ సమీపంలో ఆదివారం రాత్రి చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం..కర్ణాటక తుర్కలదిన్నెకు చెందిన వడ్డె ఈదప్ప(30) బోయ ఈరన్నతో కలిసి బోర్‌మోటార్‌ను మరమ్మతులు చేయించ డానికి బైక్‌పై అయిజకు వెళ్లారు. దాన్ని బాగు చేయించుకుని స్వగ్రామానికి బయలుదేరారు. ఈ క్రమంలో బైక్ బలి శే సమీపంలో మాచర్లకు చెందిన మాల జయరాములు ఎడ్లబండి వెనుకభాగాన్ని ఢీకొ ట్టిింది. ఈ క్రమంలో బైక్ నడుపు తున్న ఈదప్ప అక్కడికక్కడే మృతిచెందగా ఈరన్నకు స్వల్పగాయాలయ్యాయి. అయితే ఈ ఘటనకు సంబంధించి తమకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని ఎస్సై కేటీ మల్లేశ్ తెలిపారు.

నేడు కోర్టు విధుల బహిష్కరణ

గద్వాల అర్బన్, డిసెంబర్ 8 : జిల్లా కోర్టు సముదాయ తరలింపు నిర్ణయాన్ని నిరసిస్తూ సోమవారం న్యాయవాదులు కోర్టు విధులు బహిష్కరించనున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రఘురాంరెడ్డి, ఉపాశ్యక్షుడు భాజా మోహముద్దీన్ అదివారం ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం అందరికీ అను వై స్థలంలో ఉన్న కోర్టు సముదాయాన్ని పూ డురు శివారుకు తరలించే నిర్ణయాన్ని తక్షణమే ప్రభుత్వం విరమిం చాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఉన్నత స్థాయిలో మన వ్యతిరేకతను తెలియజేశాం. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లటంలో భాగంగా సోమవారం కోర్టు విధులు బహిష్కరణతోపాటు కలెక్టర్‌కు వినతిపత్రం అందసేస్తామని తెలిపారు. న్యాయవాదులందరూ ఉదయం 9:30 గంటలలోగా అత్యవసర సమావేశానికి హాజరు కావాలని పిలుపునిచ్చారు.

టాలెంట్ టెస్ట్ విజయవంతం

వనపర్తి టౌన్, డిసెంబర్ 8 : గణితశాస్త్ర పితామ హుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరిం చుకొని రామానుజన్ మ్యాథ్స్ సొసైటీ, సాత్విక మెమోరియల్ చారిట బుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని రాహుల్ కళాశాలలో నిర్వహించిన శ్రీనివాస రామానుజన్ టాలెంట్ టెస్ట్ విజయవంతమైంది. ఈ టెస్ట్‌లో 98మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలో ప్రథమ బహుమతి చాణక్య పాఠశాలకు చెందిన అక్షర గెలుపొందగా రూ.3వేలు, ద్వితీయ బహుమతిని ప్రతిభ హైస్కూల్‌కు చెందిన కె.ప్రేమ్ సాయి గెలుపొందగా రూ.2వేలు, తృతీయ బహుమతిని చైతన్య స్కూల్‌కు చెందిన ఎం.అర్జున్ చంద్ర గెలుపొందగా రూ.1000 నగదు బహుమ తిను అందజేశారు. అదేవిధంగా పెబ్బేరు మోడల్ స్కూల్‌కు చెందిన ఓమేజ్‌కు ప్రభుత్వ పాఠశాలల విభాగంలో మొదటి స్థానంలో నిలిచి నగదు బహుమతిని పొందాడు. కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లేశ్, ప్రిన్సిపాళ్లు కొండా శ్రీనివాసులు, అమరేందర్‌రెడ్డి, వినోద్, రామేశ్వరమ్మ చారిట బుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మంకాల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

మదనాపురం, డిసెంబర్ 8 : అంబులెన్స్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని పీహె చ్‌సీకి మంజూ ర్తై 108 వాహనాన్ని ఆదివారం ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర వైద్య సాయంలో ప్రజలు ఇబ్బం దులు పడొద్దని మండలానికి నూతన వాహనాన్ని మంజూరు చేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్, వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీటీసీ నాగన్నయాదవ్, రవీందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కృష్ణవర్ధన్‌రెడ్డి, నాయకులు శరత్‌రెడ్డి, జగదీశ్, రామకృష్ణ, కృష్ణ, మహేశ్, మహదేవన్‌గౌడ్,సత్యం, రాములు గౌడ్, శ్రీధర్‌రెడ్డి, సాయిబాబా, శ్రీనివాసులు, వెంకటేశ్, సత్యనారాయణ, బషీర్, వైద్యా ధ్రారి భవాని, వైద్య సిబ్బంది సురేశ్‌గౌడ్, విజయ్, మహేందర్ పాల్గొన్నారు.

మదనాపురం పీహెచ్‌సీలో 108 వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

రైతులకు నష్టపరిహారం అందజేత

గద్వాల అర్బన్,డిసెంబర్ 8 : ప్రాజెక్ట్ నిర్మాణంలో భూములు కోల్పోయిన మండలంలోని రేకులపల్లి గ్రామానికి చెందిన 20మంది రైతులకు విడుదలైన నష్టపరిహారం రూ.95లక్షల విలువ గల చెక్కులను ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వ తరపున నష్టపరిహారం అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సుభాన్, బండారి భాస్కర్, రాజశేఖర్, మోబిన్, హన్మంత్ రెడ్డి, రామాంజనేయులు, నాగేంద్ర యాదవ్ తదితరులు ఉన్నారు.

అ'పూర్వ'సమ్మేళనం

వడ్డేపల్లి, డిసెంబర్ 8 : మండలంలోని కొంకల జెడ్పీహెచ్ఎస్‌లో 2006-07 ఏడాది పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఒకేచోట కలిశారు. వారి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. నిస్సహాయ స్థితిలో ఉన్న తోటి విద్యార్థులకు అందరు కలిసి సాయం చేయడం, పాఠశాలకు అవసరమైన మరమ్మతులు, సామగ్రి అందజేయడం ఇలా అనేక సహాయ కార్యక్రమాలు చేపడుతున్నారని వారిని ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో జీహెచ్ఎం అన్వర్ హక్, పూర్వపు ఉపాధ్యా యులు నరేంద్ర, శ్యాం సుందర్, భాస్కర్, లక్ష్మీకుమార్, ప్రసన్న కుమారి పాల్గొన్నారు.

అప్పటి ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మరో పోరాటానికి సిద్ధం కావాలి

వనపర్తి టౌన్, డిసెంబర్ 8 : ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు మరో పోరాటానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లా సమన్వయకర్త గంధం గట్టయ్య అన్నారు. ఆదివారం వనపర్తి మండలంలోని అంజనగిరి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజ ర్వేషన్ల వర్గీకరణ చేసుకోవచ్చని రాష్ట్రాలకు అధికారం ఇస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం చేస్తుందన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా జాప్యం చేస్తూ 50వేల పైచిలుకు ఉద్యోగాలను భర్తీ చేశారని, దీంతో మాదిగలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఇకపై ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తర్వాతనే నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా రాము, సలహాదారులుగా రమేశ్, అధ్యక్షుడిగా చింతకుంట హేమంత